2. సన్నిధిఁ జేరిన - సకల వరభక్తుల - కన్నీరు దుడుతువు - కరుణ మీరంగ = నిన్ను నమ్మినవారి నడువడి - నీవు తేటగ నెఱింగా వారికి - జెన్ను గను దీర్చె దవు న్యాయము - సన్నుతింపగ సజ్జనావన ॥నిదురఁ॥

3. మరణ కాలంబున - ధరలోఁ క్రీస్తుని సిలువ - దిరముగఁ జూచిన - నరులందఱు = వరదుఁడగు రక్షకుని దయచే - జిరపురము నిక్కముగఁ జేరుచు- గరము నేర్తురు ప్రేమ నచ్చటఁ - దరతరంబులు గడుచుచుండగ ॥నిదురఁ॥

4. పరిశుద్ధుఁడగు దేవ - పాదసన్నిధిలోనఁ - బరిపూర్ణానందము - పొదు కొని యుండు = నరక బలములు చెరుపనేరవు - పరమ జనకుని సుతుల నెమ్మదిఁ - జిరదయాళుఁడు గాచు వారల - నిరతమును దన యాత్మ బలమున ॥నిదురఁ॥

5. యేసునాధుని నమ్మి - యిలను విడిచినవారు - భాసిల్ల లేతురు - ప్రభుశక్తి నిలను = భాసురంబగు దేహములు తన - దాసు లందఱి కిచ్చి మోక్షని - వాసులముగాఁ జేసి వారల - యాస దీర్చును మాటఁ దప్పక ॥నిదురఁ॥

- పులిపాక జగన్నాథము

## 495 విశ్వాసి పునరుత్థానము

రా -యదుకులకాంభోజి (చాయ : ధరణిలోని ధనము) తా-రూపకము

మరణమునకు విజయ మేది - మరణ మోడిపోయెరా = మరణ మొంది యేసు ప్రభువు - మఱల బ్రతికి లేచెరా ॥మరణ॥

1. క్షయమందు విత్తఁబడి య -క్షయమునందు లేచురా = ప్రియుడు క్రీస్తునందు మృతులు - పెం పొసంగు ధన్యులు ॥మరణ॥

2. లౌకిక దేహము విడి పర - లోక దేహి యగునురా = భీకర యోర్దాను యేసు ప్రేమతో దాఁటించురా ॥మరణ॥

3. ధరణి దుఃఖ బాధ లన్ని - ధరణియందె విడుతుము= పరమ దేవుని దుందునట్టి - పరదైసునకుఁ బోదుము ॥మరణ॥



4. గగన వీధినండి యేసుఁ - గ్రక్కున వేం చేయురా = జగతి సర్వ మృతుల నొక్క - క్షణములో బ్రతికించురా ॥మరణ॥

5. బూర రావ మాలకించి - భూమి యెల్ల వణఁకురా = వారధిలో మృతులు జీవ - ధారులై లేచెదరురా ॥మర॥

6. భక్తులు విశ్వాసమునకు - ఫలము నొందఁ బోదురు = మూర్తి కిరీటము ధరించి - రక్తితో జీవింతురు ॥మరణ॥

7. కరుణలేని మరణమునకు - వెరవకుండ నుండుఁడి = మరణవిజయుఁడైన ప్రభుని - చరణములు నుతించుఁడీ ॥మర॥

-తూలూరి కొర్నేలియస్

## 496 పునరుత్థాన దినము

రా -పంతువరాళి (చాయ : ఇదుగో గొర్రెలకాపరి) తా-చాపు

లేచు దినము వచ్చును - మృతు లెల్ల నికఁ - లేచు దినము వచ్చును = వేచి యిల నున్నట్టి - విమలు లెల్ల నదుపు - లేచి ప్రభుని నెదురు - కొందు రానందముతో ॥లేచు॥

1. యేసు మేఘారూఢుండై - యిలకు దిగ - వాసిగ దూత లపుడు = భాసురంబుగ బాకా - పై నినాదము సేయ - గ సమాధుల నిద్రగాంచు జనులెల్లరు ॥లేచు॥

2. కడబూర ధ్వని సేయఁగ - మడిసిన వారు - తడవు సేయక లేతురు = ఎడతెగక ప్రభు నొద్దఁ - గడు సంతసంబుతో -విడువక యుందు రా - విమల లోకమునందు ॥లేచు॥

3. ఘన మహిమన్ బ్రభువు రాఁగన్ - గడలి యపుడు - తన యందుండెడి శవములన్ = ఘనముగఁ గాననము - దనయందుండెడు మృతులన్ వినయంబుతో దెచ్చి - విభుని కప్పగింప ॥లేచు॥

4. అరయంగ నీతిపరు లా - నందమున న క్షర దేహులై వెలయుచున్ =జిరత రానందంబు - బరలోకమున నెపుడు - స్ఫురిత జీవను లగుచుఁ - బరమ సుఖ మొందుదురు ॥లేచు॥